**తేది: 24-07-2018**

# పత్రికా ప్రకటన

## పంట రుణాలు, రైతుబంధు చెక్కుల వితరణ, రైతు బీమా, పంటల బీమా కార్యక్రమాలను సమీక్షించిన వ్యవసాయ ముఖ్య కార్యదర్శి సి. పార్థసారథి, ఐ.ఎ.ఎస్.

24 జులై, 2018 హైదరాబాదులోని తెలంగాణ సచివాలయంలోని కాన్ఫరెన్సు హాల్లో వ్యవసాయ ముఖ్య కార్యదర్శి సి. పార్థసారథి, ఐ.ఎ.ఎస్. వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులతో రైతులకు పంట రుణాలు, రైతుబంధు చెక్కుల వితరణ, రైతుబీమా, పంటల బీమా కార్యక్రమాలపై సమీక్షించారు.

పంటకు పెట్టుబడి కింద ఇప్పటి వరకు 49 లక్షల చెక్కులు రైతులకు అందజేసినట్లు తెలియజేసారు. ఇంకా మిగిలిన చెక్కుల రీ-వాలిడేషన్ గురించి చర్చించారు.

అలాగే పంట రుణాలు ఏ మేరకు రైతులకు అందాయనేది సమీక్షించారు. పంట రుణాల వితరణ నెమ్మదిగా ఉన్నదని, దీనిని వేగవంతం చేయాలని బ్యాంకు అధికారులను కోరారు. పంట రుణాల పంపిణీ పంట బీమాతో ముడిపడి ఉన్నందువల్ల పంట రుణాలను సకాలంలో అందించాలని, అనుకున్న లక్ష్యాలు పూర్తి చేయాలని కోరారు.

ధరణి పోర్టల్ సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తున్నట్లు తెలియజేసారు. పంట రుణాల పంపిణీ లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించాల్సిందిగా బ్యాంకు అధికారులను కోరారు. పంట బీమా గడువు తేదీలు సమీపంలో ఉన్న కారణంగా రైతులు

తమకు అందుబాటులో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్స్ ద్వారా తమ పేర్లను పంట బీమా పథకంలోకి నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి బీమాకు గడువు ఆగస్టు 31 వరకు, ఇతర పంటలకు జులై 31 వరకు ఉన్నట్లు గుర్తు చేసారు. సరిచేసిన వాతావరణ ఆధారిత పంటల బీమా కింద మిర్చి పంట బీమాకు జులై 31వ తేదీ, బత్తాయి పంటకు ఆగస్టు 9వ తేదీ గడువు తేదీలుగా గుర్తు చేసారు.

2

రైతులను రైతుబీమా పథకంలో నమోదు చేసుకునేలాగా జిల్లా అధికారులు విస్తృత ప్రచారం చేయాల్సిందిగా కోరారు. పంట రుణాలను తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్స్ ద్వారా పంట బీమాకు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

ఈ సమీక్షా సమావేశంలో అదనపు వ్యవసాయ సంచాలకులు కె. విజయ కుమార్, వ్యవసాయ అధికారులు, ఎన్.ఐ.సి. ప్రతినిధి సహా ఆంధ్రా బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంకు. ఎ.పి.జి.వి.వి., కెనెరా బ్యాంకు, గ్రామీణ బ్యాంకు, కార్పోరేషన్ బ్యాంకు, తదితర బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

. వ్యవసాయ శాఖ